తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఘం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
12 ఆగస్టు 2025
సంపుటి : 358
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## అణు బెదిరింపులకు భయపడం

- అమెరికా అండతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పాక్‌కు అలవాటే..
- అణు బెదిరింపులపై తీవ్రంగా స్పందించిన భారత్


న్యూఢిల్లీ,
పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ .. భారత్‌కు అణు హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన.. తమది అణ్వాయుధ దేశమని, అవసరమైతే అణుయుద్ధానికి దిగుతామంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. తాము నాశనమైతే.. తమతోపాటు సగం ప్రపంచాన్ని తీసుకెళ్తామంటూ -మిగతా 2 లో



## ఏంపీలకు మరో కొత్త నివాస సముదాయం

- కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,
ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా -మిగతా 2 లో



## వచ్చే మూడురోజులు భారీ వర్షాలు


హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ

న్యూఢిల్లీ
దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా -మిగతా 2 లో



# రాహుల్ అరెస్ట్

'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం



- మల్లికార్జున్ ఖర్గే ప్రియాంక, అఖిలేష్ తో సహా పలువురు ఎంపీలు అరెస్ట్
- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు
- పోలీసులు ,ఎంపీల మధ్య తోపులాట
- బారిగేడ్లు ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- అడ్డుకున్న పోలీసులు.. ఆగ్రహించిన ఎంపీలు

న్యూఢిల్లీ,
బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను మార్గమధ్యంలో వాళ్లను అడ్డుకుని అరెస్టు చేశారు.. బిహార్‌లో ఓట్ల -మిగతా 2 లో



## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

హైదరాబాద్,
సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి -మిగతా 2 లో

## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

- బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్,
తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను -మిగతా 2 లో




## అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

- అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు.. ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు
- రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి
- తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,
కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని పిచ్చోడిలా గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డి చెంప ఛెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే -మిగతా 2 లో





## టెన్త్ పరీక్షలపై వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

- పాత పద్ధతిలోనే పరీక్షలు!

హైదరాబాద్,
పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేయాలన్న నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. -మిగతా 2 లో


## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు

- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలి
- రెబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన
- ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,
దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ ప్రక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని -మిగతా 2 లో





## ఈడి విచారణకు హాజరైన రానా

సుమారు నాలుగు గంటలపాటు విచారణ

హైదరాబాద్,
బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- -మిగతా 2 లో

ఎడిటర్: రత్నం వారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# రాహుల్ అరెస్ట్

(మొదటి తరువాయి)

జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి తరువాయి)

విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.

ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణకి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

(మొదటి తరువాయి)

అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలన్న సంగతి పార్లమెంట్‌లో ఇవాళ నిరూపించబడిందని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేయలేదని కేటీఆర్ తెలిపారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందని వివరించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమించిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని తెలిపారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018-19 నుండి 2023-24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 50 వేల కోట్లకు పైగా పెరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనం అన్నారు.

అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు..ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు

బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రి అయిన మరు క్షణం నుంచే విపరీతంగా అప్పులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన సంగతిని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలన్నారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

(మొదటి తరువాయి)

తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై



విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# అణు బెదిరింపులకు భయపడం

(మొదటి తరువాయి)

తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మునీర్ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. మునీర్ అణు బెదిరింపులను తీవ్రంగా ఖండించింది. అమెరికా నుంచి పాక్ ఆర్మీ చీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొంది. ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదని తెలిపింది. దేశ భద్రత కోసం ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు పాక్‌పై విరుచుకుపడుతూ భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పాక్‌కు అలవాటేనని దుయ్యబట్టింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటేనని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్నిబట్టే స్పష్టమవుతోందని పేర్కొంది. పాక్ సైన్యం.. తీవ్రవాద గ్రూపులతో చేతులు కలిపిందని విదేశాంగ శాఖ తన ప్రకనటలో వ్యాఖ్యానించింది.

# ఏంపీలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి తరువాయి)

ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు- 40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఒఃఉ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ భేటీ

(మొదటి తరువాయి)

పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# టెన్త్ పరీక్షలపై వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

(మొదటి తరువాయి)

పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులను ఎత్తివేసి 100 మార్కులకు ప్రశ్నపత్రం రూపొందించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది నవంబర్‌లో జీవో జారీ చేసింది. అయితే ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఎన్‌సీఈఆర్‌టీ వర్క్‌షాపులో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఈడి విచారణకు హాజరైన రానా

(మొదటి తరువాయి)

తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

# పేద ప్రజలందరికీ గూడు,నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**-ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుంది**

**-ఇల్లు రాలేదని ఎవరు అధైర్య పడొద్దు.. ఇది నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం**

**-క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హౌసింగ్ ఎండీ వి.సి గౌతమ్, కుడా చైర్మన్ ఇనుగాల**



**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు:** పేద ప్రజలందరికీ గూడు,నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను క్షేత్రస్థాయిలో హౌసింగ్ ఎం.డి వి.సి గౌతమ్ , కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు పర్యటించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు హౌసింగ్ ఎం.డీ గౌతమ్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల 6నిర్మాణ దశలో ఉన్న క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటి నాణ్యత తదితర విషయాలను అడిగి తెలుసుకొని లబ్ధిదారు నందునూరి లత ఇంటి నిర్మాణం వద్ద కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులను నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాని ఎమ్మెల్యే నాగరాజు, హౌసింగ్ ఎం.డీ గౌతమ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ హౌసింగ్ ఎం.డీ గౌతమ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణస్థితిగతులను అడిగి తెలుసుకొని అలాగే మహిళ సంఘాల నుంచి సుమారు 2నుంచి 3 లక్షల వరకు రుణాలు అందుతున్నాయని, నా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్/గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు.అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు.అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే సత్వరమే స్పందించి త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 11,తరంగాలు:** నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష 98 వేల మంది బాలబాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. ఒక సంవత్సరం నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం,రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని కలెక్టర్ కు తెలిపారు.ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఈ రోజు పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 18వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. అనంతరం ధర్మారం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులకు స్వయంగా అల్బెన్డజోల్ మాత్రలు వేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిడబ్ల్యూ ఓ రాజమణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య,తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్**




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు :** ఈనెల ఆగస్టు 12 నుంచి 31వ తేది వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ పిలుపునిచ్చారు.సోమవారం వరంగల్ లోని వివేకానంద కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం రాక ముందు దేశ స్వాతంత్రమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ చరిత్రలో నిలిచిందని,దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల ఆగస్టు 12 తేది నుంచి 31వ తేది వరకు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవాలను విద్యార్థులు, అభ్యుదయవాదులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రేయస్ రాజు,కళాశాల కమిటీ రమేష్, ప్రశాంత్, కిషోర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్..**



**తొర్రూర్ ఆగస్టు 11 తరంగాలు** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో సోమవారం స్థానిక జమా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షులుగా ఎండి మౌలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్ మొహినోద్దీన్, సహాయ కోశాధికారిగా, ఎస్ డి చాంద్ పాషా,కమిటీ మెంబర్స్ ఎండి అబ్దుల్ గని,ఎండి అమినుల్ ఇస్లాం,ఎండి ఎజాజ్,ఎండి యాకూబ్ ఎండి ఇమ్రాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దిన్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన మాతోటి ముస్లిం సోదరులందరికీ పేరు- పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలుపుతూ మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ విస్తరణ కోసం కృషి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



న్యూఢిల్లీ, ఆగస్టు 11,తరంగాలు : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు.ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ( ఓఎన్డిసి), గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జెమ్)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**హైదరాబాద్, ఆగస్టు 11,తరంగాలు** కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,చాకలి ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ కర్ర రవీందర్ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో శస్త్ర చికిత్స జరిగింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిమ్స్ హాస్పటల్ కు వెళ్ళి రవీందర్ ఆరోగ్య పరిస్థితులను వైద్యులతో మాట్లాడి , పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు జిల్లా , మండల గ్రామ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు ఉన్నారు.

# రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని రైతులందరూ రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా చేయిస్తున్నదని రైతులు18 -59 సంవత్సరములు (14-08-1966 నుంచి 14-08-2007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ 05-07 2025 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని అన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చేయించుకోవాలని అన్నారు.రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అరూరి పరామర్శ





**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు :** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని మామునూర్ గ్రామానికి చెందిన నల్లతీగల కుమార స్వామి తల్లి ఉపేంద్ర, దాసరి ప్రభాకర్ తండ్రి దాసరి నర్సయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి పార్థివ దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన సింగారపు బాబు తల్లి రామలక్ష్మి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కళయిక

**-ఉపాధ్యాయులకి ఆత్మీయ సన్మానం.**

**-చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న విద్యార్థులు.**






**వర్ధన్నపేట ప్రతినిధి,ఆగష్టు 11, తరంగాలు:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని తక్షశిల జూనియర్ కళాశాల వర్ధన్నపేట లో 2004-2006 ఇంటర్ సిఇసి గ్రూప్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులని విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించి వారి దీవెలను పొందారు. అంతే కాకుండా విద్యార్థులు అందరూ ఆహ్లాధ వాతావరణం లో ఉపాధ్యాయులతో కలిసి కళాశాల ప్రాంగణంలో వారు చదివి, విద్యాబుద్ధులు నేర్పిన వారికి చిహ్నంగా మొక్కలు నాటారు. విద్యార్థులు వారి ప్రతిభకి గుర్తుగా ఇంతటి కార్యక్రమం నిర్వహించడం పై ఉపాధ్యాయులు విద్యార్థులని దీవించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజిడి బుచ్చిపాల్ రెడ్డి,తెలుగు అధ్యాపకులు ఓంకార చారి, సివిక్స్ అధ్యాపకులు ఐతా సుధాకర్, ఎకనామిక్స్అధ్యాపకులు వెంకన్న, విద్యార్థులు ఆరెల్లి నాగర్జున, కృష్ణ ప్రసాద్, గుడికందుల శ్యాం ప్రసాద్, నందన బోయిన ప్రవీణ్, అల్లాడికర్ణాకర్, ఓరుగంటి ప్రశాంత్, ఐలేష్, సీనపల్లి బిక్షపతి, పిడుగు రాజు, పెళ్లి కుమారస్వామి, రంజిత్, సతీష్, మహేష్ తాళ్లపల్లి మౌనిక కక్కర్ల సుహాసిని, బైరు స్వప్న, సరిత, శ్రీలత, నాగరాణి, సునీత, అనిత, ధనలక్ష్మి, సుజాత,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యవైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

**-ఈనెల 12వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**-ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు :** విద్యారంగాన్ని, వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్ నుండి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ. ఐ. ఎఫ్. డి. ఎస్), అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏ . ఐ.ఎఫ్.డి. వై) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది.విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేద చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని అన్నారు. చివరికి మంత్రులు, ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని, నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు టీఎస్ డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఏ ఐ ఎఫ్ డి వై జాతీయ ఉపాధ్యక్షులు గాధగొని రవి మరియు సోదర సంఘాలు, వామపక్ష విద్యార్థి యువజన సంఘ రాష్ట్ర నాయకత్వం కూడా హాజరవుతున్నారు. కావున అధిక సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

# ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్





**మహబూబాబాద్., ప్రతినిధి, గూడూరు,ఆగస్ట్.11, (తరంగాలు)** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిదిగా సోమవారం దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో, జాతీయ నిర్మూలన కార్యక్రమం ద్వారా నిర్దిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు, ముందస్తు నిరోధక చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మాట్లాడుతూ,ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లో పిల్లలందరూ, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వబడతాయని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రలు చూర్ణం చేసి అందించాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకు మాత్రమే చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని, మూడు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలు ఆల్బెండజోళ్ళు మాత్రమే సరిగ్గా నమిలి పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని, ఆల్బెండజోల్ మాత్రమే ఇంటికి ఇవ్వరాదని పేర్కొన జరిగింది.ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం వల్ల, పోషకాహార లోపంఅధిగమించవచ్చని,రక్తహీనత భారం తగ్గుతుందని, కడుపునొప్పి,వికారం, వాంతులు విరోచనాలు,తగ్గించుకోగలుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం,స్థానిక వైద్యాధికారి డాక్టర్ యమునా, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపల్ రమేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ కేఎల్ఎన్ స్వామి, గోపీచంద్, లో కియా, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





**-ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్.,ప్రతినిధి, ఆగస్టు. 11, (తరంగాలు)** ప్రజావాణిలో వచ్చిన ప్రజా వినతుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోఅన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, ఆయన అన్నారు,ఈ సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన షబీరుద్దీన్ తను ఉన్నత విద్యను చదివి ఉన్నానని బయ్యారంలో మీ సేవా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండ కు చెందిన జి.పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటు తో మరణించారని తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్నానని గత 11 నెలలుగా జీతం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తీసివేసారని తనకు తన ఉద్యోగంతో పాటు జీతం ఇప్పించాలని కోరారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి ( 84 ) వచ్చాయి అట్టి ధరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు సత్వర చర్యలకై ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, ఎల్.డి.ఎం. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వీరన్న, మెప్మా అధికారి విజయ కలెక్టరేట్ పలు సెక్షన్ లసూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, రాఘవరెడ్డి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : గద్దం నాగరాజు
జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మహబూబాబాద్ లో మద్యం మత్తులో స్నేహితుని హత్య...!!

**-నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు...**
**-వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతిరావు**

**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.11, ( తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భూపతన్నకాలనీ కి చెందిన నిందితుడు అయిన సంపతు శ్రీను,మృతుడు తుళ్ల ప్రభాకర్ స్నేహితులు..వీరిద్దరూ ఎలాంటి బాధ్యత లేకుండా అప్పుడప్పుడు పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసలుగా మారారు. వీరు మహబూబాబాద్ లోని లెనిన్ నగర్ ఉండేవారు.ఈనెల మూడవతేదీన రాత్రి సుమారు 10.30 గంటలకు మృతుడు ప్రభాకర్ తన ఇంటి ముందు మద్యం తాగుతుండగా, అప్పటికే మద్యం సేవించి ఉన్న నిందితుడు సంపతు శీను అక్కడికి చేరుకొని మద్యం ఎందుకు తాగుతున్నావు అని అడిగాడు.ఈ..క్రమంలో మాట..మాట పెరిగి నిందితుడు శీను ను ప్రభాకర్ "నా ఇంట్లోకి రాకు ఇక్కడినుంచి వెళ్ళిపో అని అన్నాడు. మళ్ళీ ఇరువురు తీవ్రంగా గొడవ పెట్టుకున్నారు. దాంతో నిందితుడు సంపతు శీను కు కోపం వచ్చి పక్కన రేకుల ఇంటి వద్ద ఉన్న కర్రని తీసుకొని క్షణికావేశంతో,సిసి రోడ్డు మీద చాపలో కూర్చుని ఉన్న ప్రభాకర్ తలపై గట్టిగా కర్రతో కొట్టాడు. దాంతో ప్రభాకర్ కింద పడిపోయాడు. ఆవేశంలో మళ్ళీ అతనీ తలపై గట్టిగా రెండు, మూడు దెబ్బలు కొట్టాడు. రక్తం మడుగులో ఉన్న ప్రభాకర్ ని




చూసి భయపడి కర్రను ఎక్కడి నుంచి తెచ్చాడో మళ్ళీ అక్కడే పెట్టేసి, వచ్చి మద్యం మత్తులో ఉండడంతో అక్కడే ఇంట్లో పడుకున్నాడు. ఉదయం లేచి, మత్తు నుంచి తేరుకొని ప్రభాకర్ చనిపోయాడని నిర్ధారించుకొన్న సంపతు శీను పోలీసులు పట్టుకుంటారేమో అన్న భయంతో అక్కడి నుండి పుష్ పుల్ ట్రైన్ ఎక్కి, ఖమ్మం పారిపోయాడు. అక్కడే మిల్లుల్లో పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో తిని, తాగుతూ అక్కడే ఉన్నాడు. సోమవారం (11.08.2025) గోల్కొండ ట్రైన్ కు మహబూబాబాద్ కు వచ్చి ట్రైన్ దిగిన సంపతు శీను తన ఇంటికి వెలుతున్న క్రమంలో అక్కడే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి భయంతో పారిపోయే ప్రయత్నం చేసాడు. దీంతో అనుమనం వచ్చిన పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా తూళ్ల ప్రభాకర్ ని హత్య చేసింది తానేనని శీను ఒప్పుకున్నాడు. హత్య చేసిన తీరును వివరించాడు.హత్యకు ఉపయోగించిన కర్రను లెనిన్ నగర్ లో పోలీసులు స్వాదీనం చేసుకొని, కేసునమోదు చేసి నిందితున్ని న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఇట్టి కేసులో నిందితున్ని పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ని, టౌన్ ఎస్ఐలు ప్రశాంత్ బాబు, శివ, అశోక్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రుద్రయ్య, రమేష్ చంద్ర, గౌతమ్, నాగరాజు తదితరులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ అభినందించారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-అమరులను యాది చేసుకుందాం**
**-హక్కులకై పోరాడుదాం**
**-కేజీకేస్ మండల అధ్యక్షుడు డొనికెన రామన్న**

**నర్సింహుల పేట ఆగస్టు 11 తరంగాలు**
ఈనెల 2 తేదీ నుండి 18 వ తారీకు వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక గీతన్నల చైతన్య యాత్రలో భాగంగాసోమవారం నర్సింహులపేట మండల కేంద్రము పొట్టి శ్రీరాములు సెంటర్ లో అమరుల యాదిలో యాత్రలో భాగంగా కేజీ కేఎస్ గ్రామ అధ్యక్షులు గాడిపెల్లి రవి అధ్యక్షతన సర్ధార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేజీ కేఎస్ జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం కృషి మరువలేనిదని, హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ



జోహార్లు తెలుపుతూ, ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టీ ఎఫ్ టీ, ఏర్పాటు,చెట్టుపై గీత కార్మికునికే హక్కు, ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకు న్నట్టు వివరించారు, కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్, కోకో-కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీకెస్ మండల అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.4 వేలకు,ఎక్స్ గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని , నర్సింహులపేట మండలంలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ నెల 16వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రం కొరివి గేట్ సెంటర్ లో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి గౌడ కులస్తుల ఇంటికొకరి చొప్పున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ చేసి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘ నాయకులు, కార్మికులకు పాల్గొన్నారు

# 30 పార్టీలు మారే బృంగి ఆనంద్ కుమార్ కు తల్లోజు ఆచారి గురించి మాట్లాడే అర్హత లేదు.

**కల్వకుర్తి.ఆగస్టు.11.తరంగాలు ప్రతినిధి.**
మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రామ్ భూపాల్ రెడ్డి
కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడుభారతీయ జనతా పార్టీ ఆఫీసు కల్వకుర్తిలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ముందుగా కార్యక్రమంలో మొగలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రజలు 9సార్లు ఆనంద్ కుమార్ ను ఓడించారని అయినా బుద్ధి రాలేదని ఆచారి గురించి మాట్లాడే అర్హత ఆనంద్ కుమార్ కి లేదని ఆనంద్ కుమార్ నీ చరిత్ర కల్వకుర్తి ప్రజలకు తెలుసని ఎక్కడ పచ్చగా ఉంటే అక్కడ పందిరి కప్పే నీవు ఆచారి గురించి విమర్శ చేస్తావా. నీ రాజకీయ చరిత్రలో ఎన్నిసార్లు ఎన్ని పార్టీలు మారావ్. మొదట రాజకీయ రంగ ప్రవేశం భారతీయ జనతా పార్టీతో మొదలైన సంగతి మరిచావా.ఏ పార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉంటే డబ్బుల కోసం ఆ పార్టీ కు జై కొడతావు నీవు లాభం కోసం మారిన పార్టీ అంటూ ఏదీ లేదు. టిడిపి. టిఆర్ఎస్. కాంగ్రెస్. ఇలా పూటకు ఒక పార్టీ మారతావ్.నువ్వు రాజకీయ అజ్ఞానివి నువ్వు కేవలం రాజకీయ పదవుల కోసం పబ్బం కడుగుతావు.నీ చరిత్ర మొత్తం కల్వకుర్తి నియోజకవర్గం తెలుసు.ఆరుసార్లు కాటన్ మిల్ ఎలక్షన్ లో చిత్తుగా ప్రజలు నిన్ను ఓటమిపాలు చేశారు.అదే ఆచారి ఆమనగల్ కాటన్ మిల్ ఎలక్షన్ లో ఎప్పుడు




ఓడిపోలేదు.ఇంకోసారి ఆచారిని కించపరిచే విధంగా మాట్లాడిన బిజెపి నాయకుల గురించి మాట్లాడిన నీ బండారం బయట పెడతాం ఖబర్దార్ అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ30సంవత్సరాలుగా 30 పార్టీలు మారిన బృంగి ఆనంద్ కుమార్ కి ఆచారి గురించి మాట్లాడే అర్హత లేదు. కాటన్ మిల్ ఎలక్షన్ లో కౌన్సిలర్ గా ఓటమిపాలైన వ్యక్తి ఆనంద్ కుమార్ చైర్మన్ గా అవ్వాలని చూస్తున్నావు కానీ కౌన్సిలర్ గా నువ్వు ఉన్న ఏరియాలో గెలువ లేవని వేరే వార్డులో వెళ్లి అభ్యర్థిగా నిలిచావు అక్కడ కూడా ఓటమిపాలయ్యావు. తల్లోజి ఆచారి 1000 కోట్లతో కల్వకుర్తి బైపాస్ నుండి తిరుపతి వరకు హైవే రోడ్డు నరేంద్ర మోడీ గారితో మాట్లాడి సాంక్షన్ చేయించడం జరిగింది. అలాంటి గొప్ప వ్యక్తి గురించి మాట్లాడిన నిన్ను నీ చిత్తశుద్ధికే వదిలేస్తున్నాం.నీవు చేసే సెటిల్మెంట్లు. ప్లాట్ల దందాలు. ప్రతి ఒక్కటి భారతీయ జనతా పార్టీకి తెలుసని అవన్నీ బయట పెడితే నువ్వు ఓటు కాదు కదా రాజకీయ సన్యాసం తీసుకుని ఇంట్లో కూర్చుంటావని హెచ్చరించిన బిజెపి పార్టీ గుర్రాల రాంగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్,నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పాలకూర్ల రవి గౌడ్, సురేందర్ గౌడ్, గుండోజు గంగాధర్, నాప శివ,కొల్లూరు శ్రీధర్,తగుళ్ల వెంకటేష్ యాదవ్, లక్ష్మీ నరసింహ, సాయి,తోడేటి అరవింద్ రెడ్డి, వాకిటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు



**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.11, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ సభ్యులకు 2 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా,నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా,సభ్యులు ఎండి సైదులు,ఎండి యాకూబ్ పాషా,ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహాబెల్లి,ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మాదాసు లక్ష్మణ్ కు సన్మానం



**గణపురం ఆగస్టు 11 తరంగాలు:**



గణపురం మండల కేంద్రానికి చెందిన కవిరచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ ను భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు. శ్రీ వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా అందులో వ్రాసిన కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగింది.కవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు మాదాసు.లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది ఈ కవి సమ్మేళనం పుస్తకావిష్కరణ వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా విశిష్టకవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధని హై స్కూల్లో విద్యార్థులకు నులిపురుగు మందుల పంపిణీ



**మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం,ఆగస్టు. 11, (తరంగాలు)**
జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నంబి కిషోర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా అవసరం అన్నారు.విద్యార్థులు నులిపురుగుల బారిన పడకుండా శారీరక,మానసిక ఆరోగ్యం,రోగనిరోధక శక్తి పెంచడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్,సూపర్వైజర్ చారి,ఏఎన్ఎంలు జయమ్మ, మమత,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ





**-ఎవరు ఆందోళన చెందవద్దు**
**-రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది**
**-పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**
**-నాడు రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**
**-అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అందిస్తా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**



**హన్మకొండ ప్రతినిధి,ఆగస్టు 11,తరంగాలు:** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందవద్దు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హసన్పర్తి మండలం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2,55,56,65,66 డివిజన్ల, గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు హసన్పర్తి కేడీఆర్ ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.తొలుత నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు రేషన్ కార్డ్ డీలర్లు, ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం మట్టెడ సునీత ఎమ్మెల్యే నాగరాజుకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో సీతానగరం గ్రామ టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల



ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు.ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు .ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు.శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు,ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని,రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు.చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**వర్ధన్నపేట, ఆగస్టు 11, తరంగాలు:** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు పల్లె దావాఖన వైద్యురాలు నేహా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత చేతులు కడగడం, పరి శుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్, రాజకుమారి, రహీం , శ్రీనివాస్, గాయాల సుమన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నానో డిఏపి,నానో యూరియా వాడకాలను పెంపొందించుకోవాలి


**కోరమండల్ కంపెనీ డాక్టర్ హరి,ఆగ్రానమిస్ట్, డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్**




**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు :** రాబోయే రోజులలో డిఏపి, యూరియా ఉండవని అందరూ నానో డిఏపి, నానో యూరియా వాడకాలను పెంపొందించుకోవాలని కోరమండల్ కంపెనీ డాక్టర్ హరి,ఆగ్రానమిస్ట్, డెవలప్మెంట్ ఆఫీసర్ మంజునాథ్ కోరారు. సోమవారం ఏరువాక రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కొడుతున్న పేట మండలం దమ్మన్నపేట గ్రామంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరమండల్ కంపెనీ డాక్టర్ హరి ఆగ్రానమిస్ట్, డెవలప్మెంట్ ఆఫీసర్ ది మంజునాథ్ హాజరై మాట్లాడుతూ డిఏపి, యూరియా,నానో ఏరియా ఏ విధంగా వాడాలనే పద్ధతులను క్లుప్తంగా వివరించారు. ఏదైనా వాడినప్పుడు మొక్కకు కొద్దిగా కొద్దిగా అప్లై చేయాలని, ఒకే సారి ఎక్కువ మొత్తంలో వేయకూడదని,కాంప్లెక్స్ ఎరువులు ఎప్పుడైనా దుక్కిలో వేసుకోవాలని, కాంప్లెక్స్ ఎరువులను వాడకాన్ని తగ్గించుకోవాలని కోరారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ మన సంఘంలో ఉన్న సభ్యులందరూ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం వ్యవసాయం చేసుకోవాలని అన్నారు. ముందు మనం కూడా ఎక్కువ రసాయనాలను వాడకుండా నాణ్యమైన పంటలను పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆళ్ళ చిన్న కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

**బాధితునికి ఎల్ ఓ సి అందజేసిన**
**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



**డోర్నకల్ అర్సీ ఆగస్టు 11 తరంగాలు** హైదరాబాద్ బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో,డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన బాలేం వీరన్న కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,50,000 విలువైన ఎల్ఓసి (లెటర్ అఫ్ క్రెడిట్) ను ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల సమస్యలు పరిష్కరించడమే మా కర్తవ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటొక్కటిగా నెరవేర్చుకుంటోంది. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా మేము నిలబడతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ ,కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ ,దీపంగి భిక్షం ,బాలేం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ అర్ అండ్ బి జి ఎస్ ఆర్,పిజి కళాశాలకు గర్ల్స్ జనరల్ హాస్టలను ఏర్పాటు చేయాలి




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు11(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం జిల్లా పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బి సి ఎన్ ఆర్ డిగ్రీ,పీజీ కళాశాలకు గర్ల్స్ జనరల్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ....ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ,పీజీ కళాశాలలో సుమారు 4000 పైన విద్యార్థులు చదువుకుంటున్నారు ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీహాస్టల్స్ ఉన్న అవి సరిపోవడం లేదు.కావున కళాశాలకు అనుబంధంగా గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్మెంట్స్ విడుదల చేయాలని ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రభుత్వ విద్యాసంస్థలను పక్కనపెట్టి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది ఖమ్మం జిల్లాలో అతిపెద్ద కళాశాలకు హాస్టల్స్ చూస్తే రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.అవి కూడా సరిపోకుండా ఉన్న పరిస్థితి ఖమ్మం నగరంలో ఉన్నాయి కళాశాలకు హాస్టల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగ సమస్యను పరిష్కరించకుండా బడా కార్పొరేట్ విద్యాసంస్థలనుకొమ్ము కాస్తుంది పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి కనపడతా ఉంది.ప్రైవేటు డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చదువుకోవాలంటే స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి పేద విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితి ఉంది.సర్టిఫికెట్లు తీసుకోవాలంటే ఫీజులు కడతానే సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేట్ డిగ్రీ కళాశాలయజమాన్యం విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని గురుకులాల సమస్యలు పరిష్కరించాలి.గురుకులాలలో అద్దె భవనాలు తో నడుపుతున్న గురుకులాల కు సొంతభవనాలను ఏర్పాటు చేయాలి ఫుడ్ పాయిజన్ ని అరికట్టాలి కానీ ఈ సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది ఇప్పటికైనా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు,ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని హాస్టల్స్ గురుకులాల్లో మంచి ఫుడ్ అందించాలని,ఎవరైతే సమయపాలన పాటించని పార్టిసి వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలి.అనుమతులు లేకుండా ఖమ్మం నగరంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు నడిపిస్తున్న జిల్లా అధికారులు ఏమి స్పందించని పరిస్థితి లేదు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు పాఠశాలపై కళాశాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించిన యెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు అజయ్ చందు రాము వేణు అక్షిత్ పాల్గొన్నారు.

# అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-3458 విద్యాసంస్థలలో 1-19 సంవత్సరాల పిల్లలందరికి మందులు పంపిణీ**

**-ఆగస్టు 18న మరోమారు మాత్రల పంపిణీ నిర్వహణ**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు11(తరంగాలు) ఖమ్మం :**
చిన్నారుల్లో శారీరక,మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యా,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ....జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.నులిపురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యాసంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు.పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది,ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక,శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు.వ్యక్తిగత పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని,అంటు వ్యాధులను నివారిస్తూ ఆర్యోగంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని అన్ని సామాజిక,ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలు,అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ,ప్రభుత్వేతర పాఠశాలలో,జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.నేడు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 18న మరోమారు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని,చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఆరోగ్యవంతమైన నడవడికతో మంచిగా చదువుకోవాలని తెలిపారు.నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని, తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని అన్నారు.జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,పెద్ద వాళ్ల కంటే పిల్లల ఆరోగ్యంపై నులి పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని,పిల్లలకు అందే పోషకాలను ఇవి తీసుకోవడం ద్వారా వారిలో ఎదుగుదల లోపం కనిపించడంతో పాటు ఇతర సమస్యలకు కారణమవుతాయని అన్నారు.పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆరోగ్య సమస్యలతో పాటు ఎదుగుదల లోపిస్తుందని,రక్తహీనత,పోషకాల లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం అందించినా ఉపయోగం ఉండదని,1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసుకొని పూర్తిగా నమలమని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డా.కళావతిబాయి, ఉపాధ్యాయులు,వైద్యాధికారులు,అధికారులు తదితరులు ఉన్నారు.

# కోటగుళ్ల లోశ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల కోలాహలం






**-స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**


**-స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ సర్పంచ్ దంపతులు**

**గణపురం, ఆగస్టు 11 తరంగాలు:**
శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి, నారాయణరెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.



# రక్తహీనతను నిర్మూలిద్దాం

**పరకాల ఆగస్టు 11 తరంగాలు**
జాతీయ నులిపురుగుల నివారణోత్సవం దినము లో భాగంగా నేడు పరకాల ఎంపీడీవో పెద్ది అంజయ్య హై స్కూల్ పరకాల మరియు ఉర్దూ పాఠశాల సందర్శించారు పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాయపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు మరీ ముఖ్యంగా 2 నుండి 19 ఇయర్స్ పిల్లలు సులభంగా నులిపురుగుల బారిన పడే అవకాశం ఉంటుందని కాబట్టి చిన్నపిల్లలు గాని పెద్దవారు గానీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంవత్సరంలో రెండు మార్లు భారత ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం చే రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్నవారికి ఉచితంగా ఒకే ఒక ఆల్బెండజోల్ టాబ్లెట్ ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్వాడి స్కూళ్లలో ఉచితంగా పంపిణీ చేస్తుందని వాటిని తప్పక సేవించి నులిపురుగుల



బారిన పడకుండా ఉండి రక్తహీనతకు గురికావద్దని అన్నారు.రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య గారు పిల్లలకు హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి మరియు రక్తహీనత వల్ల కలిగే దుష్పరిణామాలు గూర్చి పిల్లలకు సవివరంగా వివరించారు. సంవత్సరంలో రెండు మార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్లు తప్పక వేసుకొని రక్తహీనతకు గురికాకుండా చురుకుగా ఉంటూ విద్యను అభ్యసించాలన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉర్దూ స్కూల్ హెడ్మాస్టర్లు మరియు టీచర్లు వైద్య సిబ్బంది డాక్టర్ మాధవి గారు, రాజకుమార్ ఆరోగ్య విస్తరణ అధికారి గారు సాంబయ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు రజిత, విద్యాసాగర్,స్వాతిఏ ఎన్ ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**నర్సంపేట ఆగస్టు 12 తరంగాలు:**
చెన్నారావుపేట గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి సోమవారం ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్ లక్క విజయ్ పిట్టల వీరస్వామి తిప్ప రమేష్ సాంబయ్య మారెల్లి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను రక్తహీనత నుండి కాపాడండి..

**- కేజీబీవీ ప్రత్యేక అధికారిణి అజిత కుమారి**



**పాలేరు ఆర్సీ, 11ఆగస్టు ( తరంగాలు ):**
కూసుమంచి మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో, పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను కూసుమంచి మెడికల్ అధికారి సాయికుమార్,తన సిబ్బంది ఆధ్వర్యంలో 300 మంది పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి అజిత్ కుమార్ మాట్లాడుతూ, కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల బాల, బాలికల్లో పోషకాహార లోపం, రక్తహీనత, పెరుగుదల తగ్గుతుందని అందుకే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఎన్ఎంలు క్రిష్ణవేణి, సునీత, కేజీబీవీ ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## విజవంతమైన నట్టల మందుల పంపిణి

**-వైద్యాధికారి డాక్టర్ సరోజ**



**చెన్నారావుపేట ఆగస్టు 11 (తరంగాలు)**
నట్టల మందుల పంపిణి విజయవంతం అయినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావు పేట వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు నట్టల మందుల పంపిణి చేశారు. మొత్తం 12171 మంది విద్యార్థులకు 11563 మందికి నట్టల మందులు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సరోజ తెలిపారు. మొత్తం 95 శాతం టార్గెట్ పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ





**చెన్నారావుపేట,ఆగస్టు 11, (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చెన్నారావుపేట వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఇన్చార్జిప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ సునీత ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా వైద్యసిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, పేగు క్రిముల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహారలోపంవంటిసమస్యలపై అవగాహన కల్పించారు. నులి పురుగుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఆల్బెండజోల్ మాత్రల వాడకం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చని, నులి పురుగులను నివారించవచ్చని,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలను మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం. లత, షహీన్,డి. రాజమణి, ఎండి అయేషా, ఎన్ లత, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్. మొగిలి, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# వనమహోత్సవం కార్యక్రమం

**ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి. జీళ్ళచెరువు పాత కాంగ్రెస్ నాయకులు.**

**పాలేరు ఆర్సీ, 11ఆగస్టు ( తరంగాలు)**
కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో సోమవారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుదీఫ్ పర్యవేక్షణలో గోపాలరావుపేట నుంచి కూసుమంచి వరకు రహదారి పక్కనే 1000 మొక్కల నాటే కార్యక్రమాన్ని , పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రారంభించారు. జీళ్ళచెరువులో సుమారు మూడు కిలోమీటర్ల పాటు మొక్కలను వేస్తున్నామన్నారు. రెండు రోజుల్లో మొక్కలు నాటడం పూర్తి చేస్తామని కార్యదర్శి రాజేష్ తెలిపారు. ప్రతి మొక్కకు ట్రీ గాడ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, అంబాల లింగయ్య, ముద్రబోయిన సత్యనారాయణ, తమ్మరబోయిన లక్ష్మయ్య , గోపి లక్ష్మయ్య, సిబ్బంది బాలబోయిన గోపి, వెంకన్న, నాగయ్య , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**సంగెం, ఆగస్టు 11,తరంగాలు :**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంగెం లో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.సంగెం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల 8,9,10, తరగతుల కు చెందిన విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు పులి రాజశేఖర్ తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల వారీగా ప్రధమ, ద్వితీయ బహుమతులను అందజేయడం జరుగుతుంది. స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర చాలా ముఖ్యమైన పాత్ర యువత ఆదర్శంగా తీసుకోవాలని పులి రాజశేఖర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం గౌరవ అధ్యక్షులు మంగ రాజన్న, జిల్లా అధ్యక్షులు తాటిపాముల రమేష్, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవం



**జఫర్ గడ్ ప్రతినిధి, ఆగష్టు 11,(తరంగాలు):**
మండలం లోని హెడ్ క్వాటర్స్ పరిధిలోని పీహెచ్ సి జాఫర్గడ్ లో డాక్టర్ రాజమల్లు, డాక్టర్ శ్రావ్య రజిని డిప్యూటీ ఏంఆర్వో ఆధ్వర్యంలో జాతీయా నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పిహెచ్ సి పరిధిలోని స్కూల్స్ హాస్టల్స్ అంగన్వాడీ సెంటర్ లలో అలబెండోజెల్ మాత్రలు 97% వేయటం జరిగింది.స్కూల్ కి వెళ్లని పిల్లలకు కూడా మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సి హెచ్ఓ ఇందిరా హెచ్ఎస్ చుక్కమ్మ,ప్రమీలా ఆరోగ్య మిత్రులు తదితరులు పాల్గొనటం జరిగింది.

# నులి పురుగుల మందులు పంపిణీ



**చెన్నారావుపేట,ఆగస్టు 11, (తరంగాలు):**
చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, పిల్లలకు గ్రామవైద్య సిబ్బంది ఆల్బండాజోల్ మందులు వేశారు.గ్రామంలోని అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వప్రాథమికపాఠశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య అధికారిని ఏఎన్ఎం శ్వేత మాట్లాడుతూ: పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మందులు వేయడం ద్వారా రక్తహీనత.తగ్గి,పోషణమెరుగుపడుతుందని, మెరుగైన మానసిక, శారీరిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.నులి పురుగుల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే చేతి గోర్లను కత్రించుకోవాలని,పరిశుభ్రమైన నీటిని తాగాలని, తినే పదార్థాలపై మూత ఉండేలా చూడాలని, పండ్లు మరియు కూరగాయలు శుభ్రమైన నీటిలో కడగాలని, చేతులను భోజనం చేసే ముందు అలాగే మరుగుదొడ్డిని ఉపయోగించినప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని, పాదరక్షలు ధరించుకోవాలని,పరిసరప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు. శ్రీనివాస్, అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి, శిరీష, ఆశ వర్కర్లు రమాదేవి అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో
# పడకెక్కిన రెండు పడకల ఇండ్లు







**మామునూరు తిమ్మాపూర్ రెండు పడకల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కలెక్టర్ సత్య శారద దేవి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు:**
గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో రెండు పడకల ఇండ్లు పడకెక్కించారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు తిమ్మాపూర్ లోని రెండు పడకల గదులను నేడు క్షేత్రస్థాయిలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండు పడకల గదులను అసంపూర్తిగా నిర్మాణం చేసి ఉన్న మామునూరు తిమ్మాపూర్ రెండు పడకల గదులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు పడకలలో మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను త్వరితిగతన పూర్తి చేసే విధంగా ఈ ఆగస్టు నెలలోపు 600 రెండు పడకల గదుల సముదాయాన్ని ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు అందజేయుటకు గాను ప్రణాళికలు సిద్ధం చేయుటలో భాగంగా ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, హౌసింగ్ పిడి గణపతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, కార్పొరేటర్ ఈదురు అరుణ, తో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ
# టౌన్ షిప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం**
**-సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి**
**-రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి,వేలం ప్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు11(తరంగాలు) ఖమ్మం:**
గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన,నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి,ఇఇ నరేందర్ రెడ్డి,జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు,బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు.ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు,బిల్డర్స్ తో ప్రీబిడ్ ముందస్తు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుద్దీప్ దురిశెట్టి మాట్లాడుతూ...ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు,మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు.పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు,ఒక్కో ఫ్లోర్కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు.మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు.నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని,ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు,బిల్డర్లు,డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు.ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు.త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని,తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని,హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు.సంఘం తరపున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్,అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

**-దేవాదుల నీటిని రామప్ప నుండి గణప సముద్రానికి తరలించాలి**
**-బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు**
**-సాగునీటిని అందించాలని తాసిల్దార్ కు వినతి**

**గణపురం ఆగస్టు 11,తరంగాలు :**
గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులను ఆదుకోవాలని దేవాదుల ప్రాజెక్ట్ నీటిని రామప్ప నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపసముద్రం చెరువులోకి తరలించాలని బిజెపి మండల శాఖ అధ్యక్షు లు ఊర నవీన్ రావు అన్నారు. సోమవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి వినతి పత్రం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సాగునీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్ ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి. బూత్ అధ్యక్షులు కాశెట్టి సాయి కన్వీనర్, రాజు తదితరులు పాల్గొన్నారు.